# బ్రహ్మరహస్యం

## విదేవమార టింగ

తుఫాను ముంచుకొస్తోందని తెలిసి మొండిగా రైలెక్కడం నాదే పొరబాటు. సామానేం ఎక్కువలేదు. ఒక సూట్‌కేసు. ఆయన చెబుతున్నా వినలేదు. నాలుగురోజులాగు ఇద్దరం కలిసే వెడదాం అన్నారు. "అంతవరకూ ఆగలేను. పండగ ముందర సెలవు పెట్టుకుని మీరు రండి. నేను వెళ్ళి తీరాలి" అని ఒప్పించి బయలుదేరాను.

రైలు పూట ప్రయాణం. ప్రయాణంలో బాబుకు కావాల్సిన పాలపొడి, నీళ్ళు సిద్ధం చేసుకున్నాను.

స్టేషనులో రైలెక్కుతూంటే ముసురు ప్రారంభమైంది. చినుకు... చినుకుగా వాన. ఈదురుగాలి —

ఖాళీగా వున్న సీట్లో కూర్చుని, ప్రక్కనే బాబుని కూర్చోపెట్టాను. వాడి ఆటవాడు ఆడుకుంటున్నాడు. సాయంత్రం అయేసరికి వూరు చేరుకుంటుంది రైలు. తెలిసిన వూరే కాబట్టి రిక్షా ఎక్కి ఇంటికి వెళ్ళిపోవచ్చు. హఠాత్తుగా వచ్చిన నన్నుచూసి ఇంటిలో వాళ్ళు ఆశ్చర్యపోతారు. ఒంటరిగా ప్రయాణం చేయడం నాకిదే మొదలు. ఒంటరిగా నేనొక్కత్తినే వచ్చేనంటే మరీ ఆశ్చర్యపోతారు.

రైలులో జనం ఆట్టేలేరు. బయట వాతావరణంలాగే బండిలో కూడా స్తబ్దుగా వుంది. నా ముందు సీట్లో ఒక నడివయస్సాయన, భార్య నలుగురు పిల్లలు కూర్చుని వున్నారు. ఇంకో చివర ముప్పయిఏళ్ళ యువకుడొకడు కూర్చున్నాడు. ఏదో ఇంగ్లీషు పత్రిక చదువుతున్నాడు.

**నాకు కడుపులో దావానలం మొదలయింది. ఒకపూట ప్రయాణం కదా అని నేనేం తెచ్చుకోలేదు. బాబు ఏడుపు మొదలుపెట్టాడు. పాలు కలపడానికి నీళ్ళులేవు. నా దగ్గర పాలు ఇచ్చాను. తాత్కాలికంగా శాంతించా డు.**

పొగ మంచులా పడుతున్న వానని అరమోడ్పు కన్నులతో చూస్తున్నారు పిల్లలు. ఉన్నట్టుండి వీస్తున్న ఈదురుగాలికి కొంచెంగా వణుకుతున్నారు.

మధ్యాహ్నం అయ్యేసరికి చిరుజల్లు, పెనువానగా మారింది. కిటికీలలో నుంచి వాన నీరు రాకుండా మూసేశారు. మసగ చీకటి. బాబుకి పాలుపట్టి నిద్రపుచ్చాను.

రైలు నడుస్తున్న శబ్దం తప్ప వేరే శబ్దాలేం లేవు. లైట్లు వెలిగాయి, మసగ మసగా. పాములా పాకుతూ పోతూవుంది రైలు. బయట వాన ఎలా వుందోనని తలుపు తెరిచి చూశాను. మంచుకొండలా వాన బయట దృశ్యం కనడపకుండా. స్టేషన్లు వస్తున్నాయి. వెడుతున్నాయి. వాన నీరు దులపరించుకుంటూ జనం ఎక్కుతున్నారు. క్రమంగా బండి నిండిపోయింది.

చీకటి చిక్కపడుతూంటే, నాలో బెరుకు ప్రవేశించింది. సాయంత్రం లోపల వూరుచేరాలి. ఇంకా సగం దూరం కూడా వెళ్ళినట్టు లేదు. ఏదో స్టేషన్లో బండి ఆగిపోయింది. అరగంటయినా కదలేదు. జనంలో కలకలం. తలుపుతెరిచి బయటికి తొంగిచూశారు.

చిన్న స్టేషను ప్లాటుఫాం అంటూ ఏంలేదు. స్టేషనులోకి వెళ్ళి వచ్చిన మనుషులు వార్త తెచ్చారు. రైలు ఇక ముందుకెళ్ళదు. రైలు పట్టాలకు గండ్లు పడ్డాయి.

జీవచ్ఛవాల్లా పడివున్న ప్రయాణీకులు ఒక్కసారి వులిక్కిపడ్డారు. ప్రతీ మనిషి ముఖంలో భయం, ఆందోళన.

రైలు కదలదనేసరికి, భోజనం, నిద్ర, స్నానం లాంటివన్నీ గుర్తుకొచ్చాయి. రాత్రి భోజనం ఎలా చేయాలి? ఈ చెక్క బెంచీ మీద ఎలా పడుకోడం? ఇంత మంది ఎలాగ?

"అమ్మా ఆకలే!" అని ఎదురు సీట్లమీద పిల్లలు గోల మొదలపెట్టారు. సంచీలోనుంచి మూట విప్పి, అటుకులు, అరిశలు, జంతికలు సర్దిపెట్టింది పిల్లలకు ఆ తల్లి. నిమిషాల్లో ఖాళీ చేశారు! 'నీళ్ళే!' అని అరుపులు. మరచెంబు తీసుకొని ఇంటాయన బయలుదేరాడు.

"అబ్బ! ఏం వాన! ఏంవాన!" అని గొణుక్కుంటూ మరచెంబు భార్య చేతికిచ్చాడు. పిల్లలందరికీ నీళ్ళిచ్చి, "ఈ ముదనష్టపు వాన ఇప్పుడే రావాలా? ఈ రాత్రి ఈ బండిలోనే జాగారం!" విసుగ్గా అంది, ఆ ఇల్లాలు.

బాబులేచాడు. పాలు కలిపి పట్టాను. తాగాడు. కాచి తెచ్చిన నీళ్ళు అయిపోయాయి. మళ్ళీ పాలు కావాలంటే వన్నీళ్ళతో కలపాలి. 'దగ్గర' పాలు ఎక్కువలేవు. ఒక్కదాన్ని బయలుదేరడం నాదే తప్పు.

ఆలోచిస్తూ చుట్టూ చూశాను. బెంచి చివర కూర్చున్నతను నాకేసే చూస్తున్నాడు. తలతిప్పుకున్నాను.

రెండుగంటలు భారంగా గడిచాయి. "అమ్మా! ఆకలే!" అని మళ్ళీ పిల్లల అరుపులు.

"ఇంకేముంది తిండానికి! అన్నీ కానిచ్చారుగా. మీరు పిల్లలు కాదు రాక్షసులు." విసుక్కుంటూ అని "పోనీ! స్టేషనులో ఇడ్లీ దొరుకుతుందేమో ఓ డజను తీసుకురండి... నాకూ ఆకలిగా వుంది" అంది.

"ఇడ్లీయా! ఈ వానలో — అసలు స్టేషనులో ఎవరూలేరు, స్టేషను మాస్టర్ తప్ప... ఈ రాత్రికి కడుపులో కాళ్ళు పెట్టుకుని పడుకోవాల్సిందే" అన్నాడు ఆ ఇంటాయన.

నాకు కడుపులో దావానలం మొదలయింది. ఒక పూట ప్రయాణం కదా అని నేనేం తెచ్చుకోలేదు. బాబు ఏడుపు మొదలుపెట్టాడు. పాలు కలపడానికి నీళ్ళు లేవు. నా దగ్గర పాలు ఇచ్చాను. తాత్కాలికంగా శాంతించాడు. మళ్ళీ ఇంకో అరగంటలో ఆకలేస్తుంది వాడికి. అప్పుడేం చెయ్యాలి.

"టైమెంతయిందండీ."

బెంచి చివరున్న యువకుణ్ణి ఎవరో అడిగారు.

"ఏడున్నర" అన్నాడు.

"అమ్మో! రాత్రంతా ఎదరే వుంది. వాన తగ్గలేదు. ఇప్పుడిప్పుడే ఈ బండి కదల్దు." ప్రయాణీకుడు వ్యాఖ్యానాలు.

పెట్టె దద్దరిల్లేలా ఏడుపులు మొదలయ్యాయి. "అమ్మా! నాకు... వస్తూందే!"

"వూరుకోవే! రాలుగాయి! ఇప్పుడెక్కడ వీలవుతుంది! వాన్నిండా జనం కూర్చున్నారు."

"అమ్మో! నేనాగలేవమ్మో!"

"నీ ముఖం మండా! బట్టలన్నీ పాడు చేసేవుకదే! ఏమండీ నీళ్ళు..."

"నీళ్ళా! బయట తుఫాను చూశావా? బయట కాలుపెడితే బంగాళాఖాతంలోనే తేలడం.."

"ఏం చెయ్యను!"

"అరవకుండా కూర్చో! తెల్లారేక చూసుకోవచ్చు."

ఈ గోలకు బాబు లేచాడు. ఏడుస్తున్నాడు. ఏం చెయ్యాలో తెలియక సతమతమవుతున్నాను.

"చూడండి! ఈ బండి ఇక్కడనుంచి ఇప్పుడిప్పుడే కదలదు. మీకు అభ్యంతరం లేకపోతే ఇవి తీసుకోండి."

బెంచి చివరకూర్చున్న యువకుడు నన్నుద్దేశించి అంటున్నాడు.

చేతిలో పొట్లం. మూడు చక్రకేళి అరటి పళ్ళు. కాడ్‌బరీస్ చాక్లెట్లు. ఒక ఆపిల్.



"వాళ్లెవ్వరూ వేరు కాదు! బాబూ! పాలు కావాలన్నప్పుడు ఒకటి నోటి కందిస్తూ వుండండి." నాకు నవ్వు వచ్చింది వాళ్లెవ్వరూ నాకు కాదు అన్నందుకు.

మరచిపోతున్న ఆకలి విజృంభించింది. మొహమాట పడితే లాభం లేదనుకుని అవి తీసుకుని థ్యాంక్స్ చెప్పాను. అమృతంలా వున్నాయి ప్రకేలీయి. ఆపిల్ పండు రుచి అద్భుతం.

బయట వాన పడుతూనే వుంది. రైలు కంపార్ట్‌మెంటులో జనం సర్దుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాలు కదిపే వీలులేదు. రకరకాల మనుష్యులు. ముసురుపట్టింది... వాన చప్పుడు 'టప టప' మని వినిపిస్తూనే వుంది. ముసురు... ముసురు ఇలా ఆ రెండింటి మధ్య భళ్ళున తెల్లవారింది.

కిటికీ తెరిచిచూసి ఆ కనపడ్డ దృశ్యం చూసి దిగ్భ్రాంతి చెందాను.

రైలు స్టేషన్లో షెడ్లు కూలిపోయాయి. బయటి రోడ్డుమీద చెట్లు గాయపడ్డ మహారాక్షసుల్లా నేలకొరిగాయి. రైలు పట్టాలు సగం మునుగుతూ నీరు.

వాన జోరు తగ్గింది.

తలుపు దగ్గరకు వచ్చి కుతూహలంగా బయటికి వచ్చినవారు బయట కనపడ్డ దృశ్యం చూసి అసహ్యంతో లోపలకు వచ్చారు. బండిలో జనమంతా బయట కాలకృత్యాల పేరుతో నానా కంగాళీ చేస్తున్నారు. పుల్లలతో ముఖాలు కడగడం మొదలుకుని పిల్లల్ని బహిర్ప్రదేశానికి కూర్చోబెట్టడం. ఆ నీటిలోనే కొందరు పెద్దలు కూడా మానవ శరీరాన్ని అదుపు చేసుకోలేని జనం.

బండిలో లోపల అప్పుడు చూశాను. కడుపులో తిప్పినట్లయింది. భళ్ళున వాంతి రాబోయింది.

"మేకల వాగు, చంద్రవంకవాగు, ఇంద్రావతి పొంగి పొర్లుతున్నాయట. రైలు వంతెన మీద అర అడుగుల నీరు పోయి పారుతోందట. ఇంకో రెండు రోజుల వరకు బండి కదలదట." కొత్తగా వచ్చిన వార్త అది. నా గుండె గుభేలుమంది.

ఈ నరకంలో ఇంకా రెండు రోజులా!

బెంచి చివర కూర్చున్న యువకుడు చేతిలో బేగ్ పట్టుకుని దిగులుగా నన్నుచూసి అన్నాడు.

"ఇంకా నానా బీభత్సం చేసేస్తారు జనం, ఈ కంపార్ట్‌మెంటుని, ఈ స్టేషన్ని, ఈ నీళ్ళు తాగితే కలరా అప్పుడంటా వస్తుంది. వాన కొంచెం తగ్గింది కాబట్టి,

రోడ్డున పడితే, ఏ లారీయో ఎక్కి గమ్యం చేరవచ్చు' వాదెక్కడి కెళ్ళాలి!"

నేను చెప్పాను.

"ఫర్వాలేదు.. ఎనభైమైళ్ళు దూరం. హైవే చేరుకుంటే ఏ బస్సో, బండో, లారీయో దొరక్కపోదు."

బాబు నెత్తుకుని, సూటుకేసు తీసుకుని రైలులోనుంచి బయట పడ్డాను. రైలులోనుంచి బయట పడ్డంత ఆనందంగా వుంది. వాన తగ్గింది.

ఇద్దరం పొడిగా వున్న స్థలాలగుండా నడుస్తూ కొంతదూరం వచ్చాం... రోడ్డులేదు... కాని దూరంగా ఇళ్ళు... ఏదో వూరు. పావుగంట తర్వాత ఆ ఇళ్ళున్న ప్రదేశానికి చేరుకున్నాం. చాలా చిన్నవూరు. ఒకటే పెంకుటిల్లు. మిగిలినవి పూరిళ్ళు. జనం సంచారం లేదు.

పెంకుటింటి ముందు పెద్ద అరుగుమీద కూర్చున్నాం.

తలుపులు తట్టాడా యువకుడు. అరవై ఏళ్ళ ముసలాయన తలుపుతీశాడు. రైలు తుఫానులో చిక్కుకోవడం, దారి వెతుక్కుంటూ ఈ వూరు రావడం చెప్పాడతను.

"వాన తగ్గేవరకు ఇక్కడ వుండండి. దానికేం భాగ్యం." అన్నాడాయన.

ఇనప పెట్టెలా వుంది ఇల్లు. లోపల చాలా భాగం ధాన్యం బస్తాలు.

ఆ ముసలాయన నాతో అన్నాడు.

"మా ఇంట్లో ఆడవాళ్ళు ఎవరూలేరు. అంతా పెళ్ళికెళ్ళారు. నీ పిల్లవాడికి, భర్తకే నువ్వు ఇంత వంట చేసుకుని నాకూ పెట్టమ్మా."

ఈ ముసలాయన మేమిద్దరం భార్యాభర్తల మనుకుంటున్నాడు. కాదని చెబితే... అనుకోని నష్టమేముంది. కాదంటే వంటరిగా ప్రయాణం చేస్తున్న నామీద సదభిప్రాయం వుండదేమో! అయినా ఈ ఒక్కరోజేగా! వంటింట్లోకి వెళ్ళి నీళ్ళుకాచి బాబుకి పాలు పట్టాను. దొడ్లో పాడి పశువులున్నాయి. పాలు సమృద్ధిగా వున్నాయి.

వేడి నీళ్ళతో స్నానం చేశాను. వంట పనిలో మునిగిపోయాను.

వంట పూర్తవుతుంటే ఆ యువకుడు వచ్చాడు.

"ఈ ముసలాయనకు చాదస్తం ఎక్కువలా వుంది. మననిద్దర్నీ భార్యా భర్తలనుకుంటున్నాడు. కాదంటే పొమ్మంటాడని వూరుకున్నాను. అయినా ఈ ఒక్కరోజే కదా! రోడ్డెక్కడుందని అడిగాను. బండిలో పంపిస్తానన్నాడు."

భోజనాలయ్యాయి.

మధ్యాహ్నం ఆకాశవాణి వార్తల్లో తుఫాను ఉధృతం ఎక్కువైనట్టు చెప్పాడు. అందుకు తగ్గట్టుగానే వాన మళ్ళీ ఎక్కువైంది.

ఆత్మారాముడు శాంతించడంతో నిద్రముంచుకొచ్చింది.

"మీరిద్దరు ఆ గది వాడుకోండి. అది నా కొడుకు, కోడలు ఉపయోగించుకుంటున్నారు" ఆ ఇంటి ముసలాయన సలహా ఇచ్చాడు.

ఆ గదిలోకి వెళ్ళాను. పెద్ద మంచం. దానిమీద చెరువంత పరుపు. తెల్లటి దుప్పటి.

ఇలా వాలగానే నిద్రలోకి జారిపోయాను.

మెలకువ వచ్చేసరికి సాయంత్ర మవుతోంది.

వాన పడుతూనే వుంది.

మంచం దిగుతూ ఉలిక్కిపడ్డాను.

మంచం దగ్గరగా అతను చాపమీద పడుకున్నాడు. బనీను... లుంగీతో పరీక్షగా చూశాను.

దబ్బపండులాంటి పచ్చటి శరీరఛాయ. ఎత్తయిన ఛాతీ, సన్నటి మీసం... చక్కటి ముక్కు. వత్తుగా, నల్లగా వంకీల జుట్టు. అలసటతో నిద్రపోతూంటే రోమన్ శిల్పంలా ఎంతో అందంగా వున్నాడు. ఇతనే లేకపోతే?... నరకం లాంటి ఆ రైల్వే కంపార్ట్‌మెంటులో—

అప్రయత్నంగా నా మనస్సు పోల్చి చూడడం మొదలుపెట్టింది. నా భర్తను... ఇతన్నీ. జర్దాకిళ్ళీతో, సిగరెట్టు పొగలతో నల్లబడ్డ పెదాలు. పీక్కుపోయిన దవడలు. రెల్లు దుబ్బులా జుట్టు. దిష్టిబొమ్మలా కళ్ళు. ఒక్కి నక్కిలా బక్కచిక్కిన శరీరం.

పరీక్షగా చూస్తున్న నాకు నాలో స్త్రీత్వం మేల్కొడం సంఘం, కట్టుబాటు, సంసారం అనన్నవి గుర్తుకొచ్చి, నిరాశతో అది నిరుత్సాహ పడడం, క్షణంలో జరిగిపోయింది.

రాత్రి వంట చేస్తున్నంత సేపు అతని మీదే ఆలోచన.

కూర, సాంబారు, పెరుగుపచ్చడి, గడ్డపెరుగు, ఆవకాయ — రుచులతో నిండిన ఆ భోజనం, ఈదురుగాలి, చినుకు చినుకుగా వాన ఇటువంటి సమయంలో ఇంట్లో వుంటే?

"రాత్రి ఇక్కడే పడుకోండి. ముసలాయనకు అనుమానం వస్తే ఇప్పుడే పొమ్మంటాడు" అతనితో అన్నాను.



ప్రేమ పెళ్ళి

"మనం పెళ్ళి చేసుకుంటే మన మధ్య ప్రేమ తరిగిపోతుంది కావేరి. అందుకే వేరే పెళ్ళి చేసుకుంటున్నా— మన మధ్య ప్రేమ ఇలాగే సాగిపోవాలని" కదిలిపోతూ చెప్పాడు.

"నేనూ అలాగనుకునే నిన్ను పెళ్ళి చేసుకుని ఆ రాజా ప్రేమని శాశ్వతం చేసుకుందామనుకున్నా. కానీ నువ్విలా మోసం చేస్తావని అనుకోనే లేదు—" బాధగా నిట్టూర్చింది కావేరి.

—కె. శేషగిరి
(కొలనుపాక)

సంశయించాడు అతను.

"ఫర్వాలేదు. కొంపలేం అంటుకోవు" అధికారికంగా అనేసరికి అతను మాట్లాడలేదు.

మధ్యాహ్నం నిద్రపోవడంతో నిద్రరావడంలేదు. మంచం మీద పొర్లుతున్నాను. ఒక విషయం నేను గమనించలేదు.

బాబు మంచం చివరకు వచ్చేశాడు.

కిరసనాయిలు దీపపు నీడలు గదంతా విచిత్రంగా పడుతున్నాయి.


నిన్నటివరకు నేననుకోలేదు. ఈ విచిత్ర పరిస్థితి వస్తుందని. ఈ పాటికి ఇంట్లో నిద్రిస్తూ వుండాల్సింది. ఇక్కడ, ఇలా ఈ రాత్రి గడపాల్సి వస్తుందని అనుకోలేదు.

'దభీ'మన్న చప్పుడు. తర్వాత గుక్కపట్టి ఏడుపు.

బాబు క్రిందపడ్డాడు. ఉలిక్కిపడి లేచాను. మంచందిగాను.

అదే సమయంలో అతనూలేచాడు. బాబును చటు

సందేహం




డోప్





## సహాయం

ప్రేమికులు ఇద్దరూ పార్క్‌లో కూర్చున్నారు. "నిన్నిప్పుడు బలవంతంగా ముద్దు పెట్టుకుంటున్నానే అనుకో. సహాయం కోసం కేకలేస్తావా సరూ" నిదానంగా అడిగాడు సర్వేశ్వరరావు.

"ఇంత చిన్న విషయానికి కూడా మీకు మరొకరి సాయం కావాలా? బానే వుంది. ఇహ పెళ్ళయ్యాక మీకు పెట్టేది ఏంటని?" పరిహాసంగా నవ్వుతూ చెప్పింది సరోజిని.

—ఇ.వి. శర్మ
(నరసరావు పేట)

క్కన అందుకుని ఎత్తుకున్నాడు. అతని చేతుల్లోంచి బాబును తీసుకున్నాను. పాలు ఇవ్వాలని చూశాను. వాడు ఏడుపు మానలేదు. అతని వంటి వెచ్చదనాన్ని నా చేతులు చవిచూసాయి. వెన్నలా కరుగుతోంది నా శరీరం.

"నా కివ్వండి" అని బాబును తీసుకున్నాడు. బాబు ఏడుపు తగ్గింది.

రాత్రి లేచి ఏడిస్తే!

వేడినీళ్ళు కావాలి. పాలు కలపడానికి రాత్రికాచి వుంచిన నీళ్ళు ఫ్లాస్కులో పోసి వుంచాను. కిరసనాయిలు దీపం తీసుకుని వంటింట్లోకి వెళ్ళాను.

బయట తుఫానుగాలి హోరుమంటూ వీస్తోంది.

ఫ్లాస్కు తీసుకుని గదిలోకి వచ్చాను.

'టప్' మని దీపం ఆరిపోయింది. తడుముకుంటూ మంచం దగ్గరకు వెళ్ళాను. ఫ్లాస్క్ మంచం క్రింద పెట్టాను.

బాబు ఏడుపు మానేశాడు.

"ఇక ఇవ్వండి. నా దగ్గరే పడుకుంటాడు" అంటూ అతనున్న వైపు నడిచాను. అప్పటికే బాబు మంచం మీదున్న విషయం నాకు తెలియదు. రెండుచేతులూచాచి ముందుకు వంగాను. దగ్గరగా వచ్చేసాను చీకట్లో కనపడక. కాలు తగిలి ముందుకు తూలాను. పైట జారి నేలమీద పడింది.... ఆ క్షణం...

అతని శరీరం, నా శరీరాన్ని తాకింది. అగ్నిపర్వతంలా నాలో దాగిన కోరిక భళ్ళున పగిలింది. బయట ప్రళయం ఝుఝుూమారుతం! నా శరీరంలో నరాలు తెగిపోయేటంతటి ఉద్వేగం. వానకి తడిసి పుడమి తల్లి పునీతం మైంది. వెచ్చటి అతని శరీరం తగిలి నాశరీరం వర్షించింది. మెత్తని నా శరీరం, వజ్రంలాటి అతని శరీరాన్ని వదిలి రానంది. ఆ ఒక్క క్షణం, భయం, బెరుకు, సంసారం, లోకం, సంఘం కట్టుబాటు ఇవన్నీ వరదలో ఎండుటాకుల్లా కొట్టుకుపోయాయి.

ఎన్నో ఏళ్ళుగా బతుకుతున్నాం. మధుర క్షణాలు కొన్నే! ఎన్నో ఏళ్ళుగా తోచిందేదో తింటున్నాం! ఎప్పుడో ఒకసారి భోజనం అసలు రుచి ఎక్కడో తెలుస్తుంది. నిద్ర సుఖం ఎప్పుడో తెలుస్తుంది. ఈ శారీరక సుఖమూ అంతే! శరీరంలో ప్రతీ అంగమూ దాహంతో నోరు తెరిచింది. తియ్యటి అమృతం ధారలా పడి వాటి తపన తీరింది. పదే... పదే....

* * *

తెల్లవారింది.

బయట వాతావరణంలో మార్పులేదు. ఈదురుగాలి తగ్గలేదు. వాన ధారాపాతంగా పడుతూనే వుంది.

అతనెందుకో చింతిస్తున్నట్టు నాకనిపించింది. ఒక విషయం నిర్ధారణ అయింది. అతనికి పెళ్ళికాలేదు. ఎలా తెలుసుంటే, అది పెళ్ళయిన ఆడదానికే తెలుస్తుంది.

"మేఘానికి వర్షించడం ఎంత అవసరమో, ఆ వర్షాన్ని భరించే భూమి అంతే అవసరమే! ప్రకృతి సహజమైన ఈ విషయాన్ని గూర్చి చింతించనక్కర్లేదు" అన్నాను ప్రొద్దున కాఫీ ఇస్తూ.

దాంతో అతను కుదుటపడ్డాడు.

మధ్యాహ్నం భోజనాలయ్యాయి. ముసలాయన అతను, పాతపేకలు ఆడుకున్నారు.

రాత్రి భోజనాలయిన తర్వాత, బిడియపడుతూ గదిలోకి వచ్చాడు అతను.

తలుపువేసి, దీపం ఆర్పేసాను.

అతనికి ధయిర్యం వచ్చింది. అది నాకు తెలిసేలా చేశాడు.

* * *

మూడో రాత్రి అతను క్రింద పడుకోలేదు. నేను అభ్యంతరం పెట్టలేదు.

* * *

నాలుగో రోజు ఉదయం సూర్య భగవానుడు కనుపించాడు. బండి కట్టించి బస్సు స్టాండుకు పంపించాడు ముసలాయన. ఆయన పేరు, ఊరు అడిగి తెలుసుకున్నాను.

బస్సు ఎక్కిన తర్వాత అతనడిగాడు.

"మీ అడ్రసు ఇస్తారా?"—

"ఊహూ... అది మాత్రం ఇవ్వను. మనసులో అనుకుని నోటికొచ్చిన అడ్రసు చెప్పాను.

అతని పేరు అడగలేదు. అడ్రసు అడగలేదు. గుళాబి, అందం, సువాసనా కావాలి నాకు. ముల్లు అక్కర్లేదు.

మళ్ళీ, జన్మలో అతను నన్ను కలవకూడదు. నా సంసారం క్షేమంగా వుండాలి. ప్రతి మధురమైన అనుభవానికి వెలుగు వెనక చీకటిలా, చేదు పర్యవసానం వుంటుంది.

అది నా కొద్దు.

ఇప్పుడు నా సంసారం నేను చేసుకుంటున్నాను.

దానికేం భయంలేదు.

మా ఇంట్లోగాని, నా భర్తకుగాని తెలియని రహస్యం!

ఆ గాలివాన రాత్రి!

ఆ తీయని అనుభవాన్ని, అది అందించిన ఆ యువకుడ్ని మరిచిపోలేదు. కాని అతనిప్పుడు కనిపిస్తే!

మళ్ళీ ఆ అనుభవం కావాలని కోరుకోను!

అతను తెలియనట్టే నటిస్తాను.

ఇలాటి రహస్యాలు చాలా జీవితాల్లో వుంటాయి. బయట పడని రహస్యాలు.

మా స్త్రీ జాతికి నోట్లో నువ్వు గింజ నానదని అపప్రథ వుంది. అది తప్పు. బ్రహ్మదేవుడు కూడా ఇలాటి మా అనుభవాల్ని చెప్పించలేడు. రహస్యాన్ని ఛేదించలేడు. నేనెవరో తెలుసుకోవాలని ప్రయత్నించవద్దు.

నా జాగ్రత్తలో నేనున్నాను. పైన నా పేరు లేదు. రచయిత్రిగా!

కాని చిన్న సూచన.

నా పేరు కావాలా?

ఈ వ్యూహంలో చొరబడి బయటకు రండి! తెలుస్తుంది.

"జలగండం టిన్ రక్కసి మాదే విరహం" వెతకండి...

గుడ్‌లక్!

గొడవ

Mallik

